# శునక ప్రహసనం

-కొలనుపాక మురళీధరరావు

ఉదయమూ, సాయంత్రంగానే ఎదురింటి బొచ్చుకుక్క "భౌభౌ" మంటూ మొరుగుతూంది. వీధి అంతా బేజారు. పక్కింటి వాడికి ఇబ్బంది వున్నా పట్టించుకోని కుక్క యజమాని. అందమైన బొచ్చుకుక్క తెల్లగా, ముద్దుగా, బొద్దుగా ఉంటుంది. 'జాతకం బాగున్న జాతికుక్క గదా!' పొద్దున, సాయంత్రం దాన్ని చూడడానికి ఒక చప్రాసి. దువ్వడం, స్నానం చేయించడం, బయట తిప్పడం వాడి డ్యూటి. ఆఫీసుకు పోనక్కరలేదు. కుక్క అవసరాలు తీర్చే ప్రభుత్వ చిరుద్యోగి. తన పిల్లలను అంత బాగా చూసుకుంటాడో లేదో తెలియదు గాని, ఠంచన్‌గా కుక్క డ్యూటికి హాజరు. దాన్ని చూసి వీధి కుర్రాళ్ళు రాయో, రప్పో వేసి అల్లరిపెట్టడం, ఆ ఆకతాయిలను చూసి ఈ కుక్క మొరగడం. ఇంట్లోవాళ్ళు బయటకు వచ్చి పట్టించుకోకపోవడం. ఇదొక శునక ప్రహసనం. ఆ వీధివాళ్ళ ఓపికకు జోహార్లు. పక్కింటి పిల్లవాళ్ళు గుక్కపెట్టి ఏడుస్తున్నా వినిపించుకోని ఆ కుక్క యజమాని. రాత్రిపూట నిదురపోదామనిన ఒకటే "భౌ భౌ" పిల్లలు నిదురలో ఉలికిపాటు. ఆ శునక యజమాని అర్థము చేసుకోని మహానుభావుడు.

ఇక లాభం లేదనుకొని ఆ అయ్యగారింటికి సామూహికంగా వెళ్ళి,

"ఓ అయ్య! నీ శునకం
మా శాంతి సుఖము మననీయదు
పోయెద మెక్కడికైనా
మాయబోతుబారి నుండి శునకరాయా!"... అని

మొరపెట్టుకొనగా

అప్పుడా శునక యజమాని,
శునకము కాదిది నా
కనకము, విశ్వాసం గల
శ్వానము అత్యంత ప్రియమైనది
దానియందు ఈసుతో పలుకుచుండిరేల... అనగా

ఆతడు గురుద్యోగి తాము సమ ఉజ్జీలు కారు. శాంతియుతంగా తమ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని విషణ్ణ వదనులై అక్కడి నుండి కదిలారు.

కాలం తన పని తాను చేసుకపోతూంది. వానాకాలం, చలికాలం గడిచిపోయి ఎండాకాలం వచ్చింది. భరింపరాని తాపం. ఇంట్లో పడుకునే రోజులు కావు. ఆరు బయట పడుకుందా మనుకుంటే "కుక్కగోల". జాగరణ తప్పడంలేదు. చిరాకులు, పరాకులు ఎక్కువ అయినాయి.

ఓ తెల్లవారు ఝామున కునుకు పట్టింది. ఇంతలో కలకలం మొదలైంది. ఏంటబ్బా ఎదురింట్లో గొడవ గొడవగా ఉంది. నాకెందుకులే అనే మనస్తత్వం కాదు. వెంటనే బయలుదేరుదామనుకునే లోగా "ఏం లేదండీ ఈ రోజు పర్వదినం గదా ఎదురింటి పెద్దావిడ పట్టుకోకను కుక్క ముట్టుకుందట. దానికి ఆవిడ కుక్కను నానా శాపనార్థాలు పెడుతూంటే కుక్క కూడా 'గుర్ గుర్‌మంటూ' ఆవిడ పైపైకి పోతూంది. దాంతో 'వేధవ పీనుగ, నా పట్టుబట్టనే కావాలా, వేధవ సంత సంత. మా ఆయన కొనిచ్చిన పట్టుబట్ట, ఇన్ని రోజుల నుండి కాపాడుకుంటూ వస్తూ వున్న' ఈరోజు ఆయన పర్వదినం గదాయని పెందలాడే లేచి మడిబట్టను మేడపైన

## రాజ్యశ్రీ నానీలు

ఇద్దరూ ఉద్యోగస్తులయేసరికి
మగతనం చిన్నబోయింది
అంధ్రుడనేసరికి ప్రధానమంత్రైనా / చులకనే
నిజం నిలకడమీద గెలిపిస్తుంది
అబద్ధం ఆపద్ధర్మంగా బయటపడవేస్తుంది
కొంగు పట్టి నడిచిన కొడుకు
నా బాట నిర్దేశిస్తున్నాడు
అరవైలో ఇరవయి కావాలని వయాగరా
ఇరవైలో పరుగులు నయాగరా
కామించే కనులకు వయసు తేడాలేదు
చిత్రంగా- వావివరుసలు కూడా లేవు
తండ్రికి కూతురంటే ప్రేమ
తనదగ్గరున్నప్పుడే కదా సుఖపడేదని
అంబరమంత అనారోగ్యం
ప్రేమ చిలకరింపుతో మటుమాయం
అహంకారం వాడికి అలంకారం
ఆమెకు మాత్రం పొగరుబోత్తనం
డాలర్ జాలంలోపడి/రూపాయి చిక్కిపోయింది.

-శ్రీమతి యం.రాజ్యశ్రీ

ఆరవేశాను" నాకేం తెలుసు యిది అక్కడ తగలబడిందని తెల్లారింది గదాయని మడిబట్ట తీసుకవద్దామని పైకి వెళ్ళాను, ఏముందీ! నా మడి బట్టపై పడుకుంది. నేను అయ్యో ఇదేం పోయే కాలమే కుక్క మడి బట్టను ముట్టుకోవడమే గాక దానిపై పడుకుంది. దీన్ని తన్ని తరిమేయండే దరిద్రపు పీనుగ. నాన్‌స్టాప్ శాపనార్థాలు పెద్దావిడ పెడుతూనే వుంది. ఆ ఇంటి యజమాని కిక్కురుమనడు. ఆ పెద్దావిడా కోడలు కాబోలు "అత్తయ్యగారూ! ఇంతమాత్రానికే హడావిడి చేయాలా? మరో చీరే ఉతుకుంటే సరిపోలా, కావాలంటే నా పట్టుచీరె మీకుతికి ఇస్తాను".

నీ చీరె ఎవరిక్కావాలే? అది మీ మావగారు నాకు చెన్నపట్నం నుండి తీసుకొచ్చిన చీరె. దాని సంగతి నీకేం తెలుసు?

ఇంతకీ మముల నేమి చేయమంటావ్?... విసుగ్గా అడిగాడు పరంధామయ్య గారు.

దాన్ని తన్ని తరుమేయండి! పీడా పోతూంది. కసిగా అంది.

బామ్మా! దాన్ని తన్ని తరిమేసే బదులు...

నోరుమూయవే బడవకానా, పెద్దా, చిన్నా లేదు. పిదపకాలం బుద్దులు. రుసరుసలాడుతూ లోపలికి పోయింది. ఇదే మంచి అవకాశమనుకొని కుక్క పడుకున్న చీరెను మళ్ళీ ఉతికించి ఆరవేసింది ఆండాళ్ళమ్మ గారు, ఆ ఇంటి కోడలు.

"నాన్న రాత్రి మస్తాను కుక్కను కట్టేయడం మరిచాడట. అందుకే మేడ మీద అటు యిటు తిరుగుతూ బామ్మ పట్టుచీరె చుట్టుకొని పడుకుంది బుజ్జిముండ" చేతులు తిప్పుకుంటు అభినయంతో శార్వరి చెబుతూంటే అందరు పక్కుమని నవ్వారు.

'ఇదంతా ఆ బద్మాష్ మస్తాను గాడి పని అన్న మాట. మొదటి నుండి చూస్తున్న నా మడి బట్టకేసి చూస్తుంటాడు దొంగచూపులు పెట్టుకొని. వాడ్ని ఎక్కడికైనా బదలీ చేయండి పీడ విరగడవుతూంది". ఈ తడవ మస్తాను వైపు బామ్మగారి గాలి మళ్ళింది. ఇంతలో మస్తాన్ లోపలికి వచ్చీ రాగానే

"ఏం రా అంట్ల వెధవా! రాత్రి ఏం చేశావు? నా పట్టు చీరె ఏమైందో తెలుసా?"

ఓ అమ్మగారు క్యా హువా? నాకేం తెల్వదు. మీ పట్టు శాడి నాకెందుకమ్మగారు" లబోదిబోమన్నాడు.

అందరికి పరంధామయ్య సర్దిచెప్పే సరికి తల ప్రాణం తోకకొచ్చింది. ఆయన స్ట్రిక్ట్ మనిషి. పనిలో లోపం జరిగితే ఊరుకోని చంఢశాసనుడు.

మధ్యాహ్నం వరకు మస్తాను చేతికి మెమో వచ్చింది. వారం రోజులు సస్పెండ్ చేస్తున్నట్లు

"ఇదెక్కడి అన్యాయం సార్! నా ఇరువై ఏండ్ల సర్వీసులో ఒక్కసారి డ్యూటి ఎగ్గొట్టలేదు. అందరి హుకుంలకు సలాం కొట్టాను" హెడ్ క్లర్క్ గారితో మొర పెట్టుకున్నాడు.

అయ్యగారు మెమో ఇవ్వమన్నారు. వారింట్లో డ్యూటి జరా నిర్లక్ష్యం చేసినవంట'

దానికి నన్ను తబాదుల చేయండి సార్!

నాకేం తెల్వదు నీవే ఆ సార్ యింటికెళ్ళి చేసుకో, పెద్దమ్మగారు గొడవ పెట్టిందంట గదా!

"సరే సాబ్ నేనే సార్ ఇంటికి పోయి మేమ్‌సాబ్‌ను అడుగుతా"

సాబ్ దౌరాకు బోయింది చూస్కొని ఇంటికి పోయి "మేం సాబ్ సలాం! నా తప్పేం వుందమ్మా పిల్లా జెల్లా గలవాడ్ని మీరెన్ని పనులు చెప్పినా చేసినాను గదా. ఆ రోజు కుక్కను కట్టేసి పోయినాను అమ్మగారు, అయితే బేబమ్మగారు పైకెళ్ళి కుక్కతో ఆడుకుంది. నేను చూశాను, సరే పాప ఆడుకుంటుంది గదా ఇంతలోకె చిన్నబాబు ప్యాంటు ఇస్త్రీ చేయించకరమ్మని చెబితే పోయిన, ఆ తరువాత ఏమైందో నాకేం తెలియదు. వారం రోజులు నన్ను సస్పెండ్ చేసిన్రు. జీతం రాదు, పిల్లలు పస్తులుండాల్సిందే ఒక్కసారి అయ్యగార్కి చెప్పండి. మీకు నా పని నచ్చకపోతే వేరే చోటికి పంపించండి, అంతేగాని నా పొట్టమీద కొట్టకండి" ప్రాధేయపడుతుండా మస్తానును చూసి.

"ఓరె మస్తానయ్యా ఎప్పుడొచ్చినవ్ పిల్లలు బాగున్నారా", తోటమాలి అడిగిండు. లోపలి నుండి పెద్దమ్మగారు "పిచ్చిసన్నాసి పొట్టమీద కొడితే మనకే పాపం. ఏదో పొరబాటు జరిగిందిలే. 'మస్తాను' నే మీ అయ్యగార్కి చెబుతాలే, దిగులు పడకు, మళ్ళీ పని లోకి రా"! హుకుం జారీ చేసింది.

అమ్మగారు ఏం చెబుతుందో, అయ్యగారు నిక్కార్సు మనిషి ఎవరిమాట ఇనడు. మవునంగా ఉండి పోయాడు. అయ్యగారి కుక్క అమ్మగారి పట్టుకోక నా తక్‌దీరు బాగాలేదంటే.

ఇంటివాళ్ళకు సలాంగొట్టి వెళ్ళిపోతున్న మస్తానుకేసి అయ్యగారి కుక్క జాలిగా మొరుగుతూ చూస్తుంది. ఏ జాతిది అయితేనేం విశ్వాసం గలది, గొలుసు గుంజుకుంటూంది. మస్తాను వెడుతున్న వైపు. ■